శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# కాలుష్యకోరల్లో పైనాపురం

## -స్థానికులకు ఉద్యోగాల కల్పనలో యాజమాన్యం మెండిచేయి

## -సెంకార్ప్ పవర్ ప్లాంట్ వద్ద ఆందోళన చేపట్టిన గ్రామస్తులు



**ముత్తుకూరు జనవరి2 ప్రభాతవార్త:** సోమవారం ముత్తుకూరు మండలంలోని పైనాపురం పంచాయితీలో సర్పంచ్ విజయ్, ఎంపిటిసీ శివ,సీనియర్ నాయుకలు రఘుల ఆద్వర్యంలో గ్రామస్తులు కాలుష్యాన్ని నివారించాలని కోరుతూ సెంకార్ప్ పవర్ప్లాంట్ ఎదుట దర్నాందోళణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనచేస్తున్న వారు మాట్లాడుతు గతంలో పచ్చని పొలాలతో, శిరి సంపదలతో ఉన్న తమ గ్రామం నేడు కాలుష్యం కోరల్లో చికుకుని కళావిహీనంగా తయారైందన్నారు. పరిశ్రమలు వస్తే తమ జీవితాలు బాగుపడతాయని భూములు ఇచ్చిన తమకు సెంకార్ప్ పవర్ ప్లాంట్ యాజమాన్యం తమకు మెండిచేయి చూపిందని వారు ఆరోపించారు. స్ధానికులకు ఉద్యోగాలు కల్పిసా్తమని హామీ ఇచ్చిన కంపెనీ ప్రతినిధులు ప్రస్తుతం తమను పట్టించుకోకపోవటం దారుణమనమన్నారు. గ్రామాన్ని అబివృద్ధి చేస్తామని చెప్పి పెంకార్ప్ పవర్ ప్లాంట్ మాట తప్పిందని, సిఎస్ఆర్ నిధులు గ్రామ అభివృద్ధికి ఎంత ఎంత ఖర్చు చేస్తున్నారో కూడా స్పష్టతను కూడా కంపెనీ యాజమాన్యం తమకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కొందరు గ్రామస్తులను లోబరుచుకునేందుకు కంపెనీ ప్రతినిధులు ముందంజయంలో ఉంటారని ఆరోపించారు. ప్రతినిత్యం బూఢిదబల్కర్ లారీలు ఎకు ్కవగా తిరుగుతుండటంతో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది స్ధానికులు ప్రమాధాలకు గురై జీవితాలను పొగొట్టుకున్నారని పేర్కొన్నారు. స్ధానికులకు ఉద్యోగాలు ఇవ్వటంలో కంపెనీ ప్రతినిధులు తమను మెసగించారని అయితే ఇతర ప్రాంతాల నుండి వచ్చి వారికి మాత్రం యద్దేశ్చగా ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో తమను ఇచ్చిన వాగ్ధానాలను ఏ ఒక్కటీ పూర్తిచేయలేదని ప్రశ్నించారు. కంపెనీకోసం భూములు ఇచ్చిన వారికి ప్యాకేజీలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఇంతరకు అమలుకు నోచుకోలేదన్నారు. గ్రామాల్లో అక్కడక్కడా మెడికల్ క్యాంపులు నిర్వహించి వారి ప్రచార ఆర్భాటాలు చేసిందే తప్ప స్ధానికులకు చేసింది శూన్యమన్నారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రాజెక్టు వద్దకు వెళ్లితే కసీసం లోనికి కూడా రానివ్వకుండా సెక్యూరిటీ వారితో ఇపుచేయించి ఘనటలు కొక్కోలలని కనీటిపర్యంతమైయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో కంపెనీల్లో స్ధానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని జీవో విడుదల చేసినా సెంకార్ప్ పవర్ప్లాంట్ యాజమాన్యం ఆ జీవోను పట్టించుకోలేదన్నారు. ప్రాజెక్టును ఇతరులకు అమ్ముకుని సంస్థ ప్రతినిధిలు లాభపడ్డారే కానీ తమ జీవితాలు, తమ విధానాలు ఏమాత్రం మారలేదన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి, మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్రెడ్డి దృష్టికి తీసుకువెళతామన్నారు. తమ సమస్యలను కంపెనీ ప్రతినిధులు పరిష్కరించకపోతే రెండురోజుల్లో పవర్ప్రాజెక్టును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటేశ్వర్లు , కాంతారావు, నరిశింహులు, మస్తానయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు



**రాపూరు, జనవరి 02 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి సోమవారం ముక్కోటి ఏకాదశి(వైకుంఠ ఏకాదశి) వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి, పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆస్ధాన మండపంలో ఉత్తర ద్వారం ఏర్పాటు చేసి స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన గరుడ వాహనంపై స్వామి వారిని ఉంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారికి కోనలో క్షేత్రోత్సవం నిర్వహించారు. సాయంత్రం6.30 నిమిషాలకు గోనుపల్లి గ్రామంలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ సహాయక కమీషనర్ జోల్లు వెంకటసుబ్బయ్య,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మహావిష్ణువు ఆలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి



**రాపూరు, జనవరి 02 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున శ్రీ మహావిష్ణువుకు ప్రత్యేకంగా పాలు,పెరుగు నెయ్యి, తేనే,పండ్లు,చందనం,కుంకుమ, కొబ్బరి నీళ్ళు, గంగజళంతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పూలాంగీ సేవ నిర్వహించారు. తదుపరి ఆలయంలో ఉత్తర ద్వారం ఏర్పాటు చేసి అందులో గరుడ వాహనం వుంచి స్వామి వారికి గరుడసేవ నిర్వహించారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వారంలో గరుడ వాహనంపై కోలువు తీరిన శ్రీ మహావిష్ణువును దర్శించుకోని పూజలు నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకుఅన్నదాన కార్యక్రమాన్ని సైదాపురం మండలం, గులిమిచర్ల గ్రామానికి చెందిన కాకుమాను సూర్యనారాయణ రెడ్డి నిర్వహించారు.

## కరోనా పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**నెల్లూరు జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సంక్రాంతి పండుగల్లో కోవిడ్-19ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య కోరారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న ఆ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. కరోనా దేశవ్యాప్తంగా వేలాది కేసులు నమోదు అవుతున్నాయని, దాని నుండి మనల్ని, మన కుటుంబాన్ని కాపాడుకోవాలంటే తప్పనిసరిగా ప్రతి వ్యక్తి మాస్క్ ధరించి, భౌతికదూరాన్ని పాటించాలన్నారు. తీవ్రమైన శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఇంఫ్లూయింజా లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రికి వెళ్ళి కోవిడ్-19 పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు











**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని నగరంలోని రంగనాథస్వామి ఆలయం, మాగుంట లే అవుట్లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం, నరసింహకొండలోని నరసింహస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు సోమవారం తెల్లవారుజామునుంచే క్యూ లైన్లలో వేచి ఉన్నారు. నగరంలోని రంగనాయకుల పేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయం నందు ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సోమవారం జై శ్రీరామ హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో భారీ ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జై శ్రీ రామ హనుమాన్ భక్త బృందం కమిటీ సభ్యులు పాదర్తి బాలాజీ మాట్లాడుతూ ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్కుమార్ యాదవ్ ఆశీస్సులతో రంగనాథ స్వామి దర్శించుకుని వచ్చే ప్రతి భక్తునికి ప్రసాదం అందించాలని మంచి ఉద్దేశంతో చీరాల నుంచి తెప్పించిన 2500 కేజీల సుమారు 50వేల డ్రైఫ్రూట్ లడ్డూలు 600 కిలోల పులిహోర సుమారు 60వేల మంది భక్తులకు ప్రసాదం వితరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఉత్తమ కుటుంబ డాక్టర్లుగా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణం





**నెల్లూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త:** జిల్లాకు చెందిన 5 మంది డాక్టర్లు ఉ త్తమ కుటుంబ డాక్టర్లుగా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ (కుటుంబ వైద్యులు) గా ఉత్తమ సేవలందించిన వారిని జిల్లాల వారీగా ఎంపిక చేసింది. ఆ ప్రకారం జిల్లా నుంచి కలువాయి, చాకలికొండ, జగదేవపేట, దగదర్తి, దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు సురేంద్రబాబు, సృజన, సుచిత్ర, అఖిల, సయ్యద్ అయూబ్లు ఉత్తమ డాక్టర్లుగా ఎంపికయ్యారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, డీఎంహెచ్వో డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో వైభవంగా ముక్కోటి ఏకాదశి



**బిట్రగుంట, జనవరి 2 ప్రభాతవార్త** కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ముక్కోటి సందర్భంగా శ్రీ స్వామి వారిని గరుడ వాహనంపై ప్రజల దర్శనార్ధం ఉత్తరద్వార దర్శనం కల్పించారు. వేకువజామున సుప్రభాత సేవతో మొదలైన ఈ కార్యక్రమంలో తిరుప్పావై పఠనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది శ్రీ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని వీక్షించారు.

**శ్రీ ప్రసన్నుడి సేవలో ఎమ్మెల్యే రామిరెడ్డి దంపతులు:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గర్భాలయాలలో కూడా శ్రీ స్వామి వారి, అమ్మవార్ల మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణ, ఈతముక్కల చంద్రశేఖర్రెడ్డి, మన్నెమాల సుకుమార్రెడ్డి, మన్నెమాల ధీరజ్, స్థానిక నేతలు కర్తం సురేంద్రరెడ్డి, పలువురు వైసిపి నేతలు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేద పఠనంతో ఆశీర్వాదం అందించి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రానికి శాశ్వతముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మాత్రమే



**ముత్తుకూరు జనవరి2 ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రానికి శాశ్వత ముఖ్యంమత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి మాత్రమే ఉండాలని ప్రజలు కోరుకుంటు న్నారని రాష్ట్ర వ్యావసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొన్నారు. సోమవార ం ముత్తుకూరు మండలంలోని ఫిషరీస్ కళాశాలలో నూతనంగా మంజూరు చేసిన సామాజిక పెన్షన్స్ల పంపినీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని పెన్షన్స్ను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతు గతంలో పెన్షన్స్ కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కమిటీలు సూచించిన వారికే పెన ్షన్స్ మంజూరు చేసేవారన్నారు. అలాంటి పరిస్థితినుండి అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా వాలంటీర్ల ద్వారా పెన్షన్ అందజేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి శ్రీకారం చుట్టి దానిని అమలు చేస్తున్నారన్నారు. సచ్చివాలయ వ్యవస్థ , వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమాలను లబ్దిదారులకు అందజేయటం జరుగుతుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేని విధంగా పూర్తి పాదర్శకంగా పెన్షన్ ్ను అందిస్తున రాష్ట్రం మనదేన్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రస్తుతం పెన్షన్స్ను 250పెంచటం జరిగిందన్నారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కి కేవలం నాలుగువేల కోట్లు పంపిణీ చేసేవారని తమ ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక 62500కోట్లు ఖర్చుచేశామన్నారు.ఈ సంవత్సరం జిల్లాలో అర్హులైన 11618 మందికి పెన్షన్స్ మంజూరు చేశామన్నారు.ఎవ్వరి పెన్షన్స్ తొలగించలేదని, తెలుగుదేశం ప్రభుత్వ విషప్రచారం మాత్రమేనన్నారు. ప్రతి నెల ఆడిట్ ఉంటుందని, దానిని వారి దృష్టికి తీసుకువుళ్లుతున్నామన్నారు. దీనిని అర ్ధంచేసుకోలేని తెలుగుదేశం నాయకులు తమపై అసత్యప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్రెడ్డి, మునుకూరు రవికుమార్రెడ్డి, సర్పంచ్లు ఆలపాటి శీనయ్య, మనుకూరు జనార్ధన్రెడ్డి,తశీల్దార్ మనోహర్బాబు, సచ్చివాలయ కన్వీనర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైసీపీ పత్తా లేకుండా చేద్దాం

**నెల్లూరు జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 2024లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని ఆ పార్టీని పత్తా లేకుండా చేద్దామని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్అజీజ్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని డివిజన్ ప్రధాన నాయకులు, క్లస్టర్ వారీగా వేరు వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్అజీజ్ మాట్లాడుతూ అందరం చేయి చేయి కలిపి రూరల్లో టీడీపీ జెండాను ఎగురవేయాలన్నారు. రూరల్లో కమల్హాసన్ నటనతో జిమ్మిక్కులు చేస్తున్న, మదమెక్కిన కొట్టుకుంటున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్రెడ్డిని సమిష్టిగా బంధించి ఆయన బారినుండి ప్రజలను కాపాడదామని అజీజ్ అన్నారు. సాభిర్ఖాన్, సురేంద్రబాబు, సాయిబాబా, రాజానాయుడు, కనపర్తి.గంగాధర్, జలదంకి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు స్పందన లాగిన్లు తెరవండి



**నెల్లూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త:** వచ్చే ఫిబ్రవరి మాసంలో జగనన్న లేఅవుట్ గృహాలను ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్నారని ఆలోగా జిల్లాలో గృహ నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం న గరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్బాబు సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద జిల్లాలో రెండు వైఎస్ఆర్ జగనన్న మెగా లేఅవుట్లలో గృహ నిర్మాణం జరుగుతుందని వాటిని ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జిల్లాకు వస్తారన్నారు. గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సోమవారం నుంచి అన్ని ప్రభుత్వ క ార్యాలయాల్లో ఈ-ఆఫీసు ద్వారానే ప్రత్యుత్తరాలు జరపాలని సంబంధిత దస్త్రాలు తనకు ఆ విధంగానే పంపించాలని, భౌతికంగా దస్త్రాలు తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. అలాగే ఈరోజు నుంచి అమలులోకి వచ్చిన ఏపీ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా ముఖ హాజరు తప్పనిసరిగా ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి వేయాలన్నారు. స్పందన యాప్లో ప్రతి రోజు లాగిన్ అయి అర్జీలను పరిశీలించి సకాలంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పరిష్కరించాలన్నారు. ఇంకా కొంతమంది అధికారులు స్పందన లాగిన్లు తెరవడంలేదని తన దృష్టికి వచ్చిందని, ఇకపై అలా జరగకుండా స్పష్టం చేశారు. స్పందన అర్జీలు 24 గంటల్లో పరిష్కారం కావాల్సినవి ఇంకా 20 ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల న్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ బిఎఫ్-7 విస్తరిస్తున్న దృష్ట్యా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఆసుపత్రులలో తప్పనిసరిగా మాస్కులు ధరించితేనే లోపలికి అనుమతించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కోవిడ్ నియంత్రణకు, చికిత్స కోసం వసతులు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కోవిడ్ మూడవ డోసు ఇంకా చాలా మందికి వేయాల్సి ఉందని, మొదటి, రెండవ, మూడో డోసు కూడా పూర్తి చేయాలన్నారు. కోర్టు కేసుల పట్ల సకాలంలో స్పందించి పేరా వారి రిమార్కులతో వాటి పరిష్కారానికి సకాలంలో స్పందించి కృషి చేయాలని సూచించారు. నోడల్ అధికారి అయిన డీఆర్వో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడి కోర్టు కేసుల తాజా నివేదికను తెప్పించాలన్నారు. కోర్టు కేసులు ముగిశాక కోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు కోర్టు దిక్కరణకు వెళ్తున్నారన్నారు. అలా జరగకుండా కలెక్టరేట్లోని న్యాయ విభాగంతో సంప్రదించి వారి సహకారంతో కోర్టు కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ నెల మూడో తేది నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ పింఛను కానుక వారోత్సవాలు నిర్వహిస్తోందని, అందులో మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాల్గొని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాల పరిధిలో అధికంగా అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం జెడ్పీ సీఈవో చొరవ చూపి సంబంధిత ఎంపీడీవోలు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. సచివాలయాల పరిధిలో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని, సిబ్బంది సరిగా పని చేయడంలేదని తరచూ ఫిర్యాదులు అందితే వారి బదిలీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అక్రమ మైనింగ్ నియంత్రణ కమిటీ సరిగా పర్యవేక్షించడంలేదని, ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, అక్రమ మైనింగ్కు పాల్పడే వారిపై తగిన చర్యలు తీసుకుని వారి నుంచి అపరాధ రుసుము వసూలు చేయాలని ఇందుకు సంబంధించిన నివేదికను వారంలోగా అందజేయాలని స్పష్టం చేశారు.

## అధాని కృష్ణపట్నం పోర్టులో యాక్సిస్ సెంటర్ ప్రారంభం



**ముత్తుకూరు జనవరి2 ప్రభాతవార్త:** మండలంలోని కృష్ణపట్నం పంచాయితీలోగల గోపాలపురం అధాని కృష్ణపట్నం పోర్టు(పాస్ సెక్షన్)ను సోమవారం ఉదయం పోర్టు సిఈఓ జిజే రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విజిటర్స్ మేనేజ్మెంట్ సిష్టమ్ ద్వారా ఆన్లైన్ఈ పాసు అందజేయటం పై హర్షం వ్యక్తంచేవారు.అదాని కృష్ణపట్నం పోర్టులో వివిధ పనులకోసం లేదా సందర్శనకోసం వచ్చే వ్యక్తులు తప్పని సరిగా ఈ పాసు కలిగి ఉండాలని సెక్యూరిటీ హెడ్ మేజర్ వెంకటేష్ భాస్కర్ తెలిపారు. విజిటర్స్ మేనేజ్మెంట్ సిష్టమ్ ద్వారా సులభంగా ఆన్లైన్లో ఈ పాసు పొందేందుకు అనీ ్న ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. పోర ్టలో అనుమతి కోసం ఆయా వ ్యక్తుల వివరాలను రిజిస్టర్వెల్కమ్.అధాని.కామ్ వెబ్సైట్ ద్వారా తమ ఆధార్కార్డు లేదా ప్రభత్వు గుర్తింపు కార్డ ్ను , వారి ఫోటోతో జతచేయటం ద్వారా క్విక్ఆర్ కోడ్ కలిగిన ఈ పాసును పొందవచ్చన్నారు. ఈ పాసులో పొందుపరిచిన వివరాల మేరకు ఆయా ప్రాంతాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అనుమతి ఇవ్వని పక్షంలో ఎందువలన ఈ పాసు రిజెక్ట్ అయిందో తెలిజయేజటం జరుగుతుందన్నారు. విఎంఎస్ ద్వారా సులభతరంగా ఈ పాసును పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సంజయ్కోతా, అడ్మిన్హెడ్ గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్, మనోహర్బాబు, దివ్య, ప్రమీద్, గుడివార శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, అధాని కృష్ణపట్నం పోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లు పంపిణి



**సీతారామపురం జనవరి 2 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల వారోత్సవాలలో భాగంగా నూతన పెన్షన్లను పంచాయితీలలోని లబ్ధిదారులకు పెన్షన్ నగదును సర్పంచ్‌లు నాయకులు అధికారులు పంపిణి చేశారు.సీతారామపురం బిట్-1 సచివాలయంలో నూతనంగా పెన్షన్ తీసుకుంటున్న 31 మంది లబ్ధిదారులకు సర్పంచ్ కొడవటి కంటి భాగ్యకుమారి ,బిట్-1 ఎంపిటిసి టిసి అల్లూరు రాజు,మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య, చేతుల మీదుగా ,అదేవిధంగా మారంరెడ్డిపల్లి పంచాయితీలో స్థానిక నేత గాజులపల్లి చంద్రారరెడ్డి చేతుల మీదుగా 9 మంది నూతన పెన్షన్‌దారులకు పెన్షన్ నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఎన్.గోవర్ధన్‌రెడ్డి,ఖాదర్‌భాషా,సచివాలయ సిబ్బంది వాలింటరీలు,పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు ఎమ్మెల్యే చేయూత




**వింజమూరు,జనవరి2ప్రభాతవార్త:** ముస్లిం క్రికెట్ క్రీడాకారులకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి 35వేల రూపాయలను టోర్నమెంట్‌కు సోమవారం తన సొంత నిధులను అందజేశారు . వింజమూరు ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డిని ముస్లింమైనార్టీ క్రికెట్ లీగ్ క్రీడాకారులు కలిసి ఈనెల 8నుండి ప్రారంభం కానున్న క్రికెట్ లీగ్ పోటీల్లో బహుమతులను అందజేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రథమ బహుమతి 20786రూపాయలు, ద్వితీయ బహుమతి 14,786రూపాయలు ప్రైజ్‌మనీ తన సొంత నిధులను అందిస్తానన్నారు. అనంతరం వారికి 35వేల రూపాయల నగదును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణింపచేసేందుకు ఎ ంఎంసిఎల్ క్రీడాకారులు చూపుతున్న క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. క్రీడాకారులు స్నేహపూరితమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించాలన్నారు . ఈకార్యక్రమంలో ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్స్



**వింజమూరు,జనవరి2ప్రభాతవార్త:**వింజమూరు ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4నుండి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహజంచనున్నట్లు ఎంఎఫ్‌సిఎ టీమ్ బృందం పేర్కొన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ప్రోత్సాహంతో పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. మొదటి బహుమతి 50116, ద్వితీయ బహుమతి 30116, మాన్‌ఆఫ్‌ది సిరీస్ 5016రూపాయలు ప్రైజ్‌మనీని అందజేస్తామన్నారు. ఎంట్రీ ఫీజు 3వ తేదీలోపు 700రూపాయలు చెల్లించాలన్నారు . ఒకజట్టులో ఆడినవారు మరో జట్టులో ఆడరాదన్నారు. ఆటలో తుది నిర్ణయం ఎంపైర్‌దేనన్నారు . టోర్నమెంట్‌లో పాల్గొనేవారు క్రికెట్‌కిట్ ను తెచ్చుకోవాలన్నారు. ప్రతి మ్యాచ్‌కు మాన్ ఆఫ్‌ది మ్యాచ్ ఇస్తామని నిర్వాహకులు మహేందర్, రాజులు తెలిపారు. కావున ఉత్సాహవంతులైన క్రికెట్ క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు

## గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి



**కోవూరు జనవరి 2 ప్రభాతవార్త :** గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎంతగానో సహకరిస్తున్నారని ప్రజలు కూడా సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని గ్రామ సర్పంచ్ విజయా తెలిపారు.కోవూరులోని గ్రామ పంచాయితీ ఆవరణంలో సోమవారం గ్రామ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇప్పటికే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ప్రధానంగా ప్రజలు చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయితీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలు ఉపయోగించుకోవాలని అన్నారు.పనులు సకాలంలో చెల్లిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.పంచాయితీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతు అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా పలు విషయాలను గ్రామ సభలో ఏక గ్రీవంగా తీర్మానించారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు ,వార్డు సభ్యులు,వాలింటరీలు గ్రామస్తులున్నారు.

## అవ్వాతాతాల ఆనందమే జగనన్న లక్ష్యం



బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త అవ్వాతాతాల ఆనందం చూడడమే జగనన్న లక్ష్యమని జొన్న వాడ దేవస్థానం ట్రస్టుబోర్డుమెంబర్ గుంటూరు కామేశ్వరీ, వైసిపి నాయకులు గుంటూరు వెంక టేశ్వర్లు అన్నారు.నూతన పెన్షన్లు పంపిణి చేసిన కార యక్రమంలో వారు మాట్లాడుతు ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినా ఒక చరిత్ర అని అన్నారు. వాలింటర్ల ద్వారా అ వ్వా తాతలకు ఇంటి వద్దకే పెన్షన్ తెచ్చి ఇచ్చిన ఘన త కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నాయకత్వంలో బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీ అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు.

## కళ్యాణ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ముక్కోటి ద్వారదర్శనం



బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వ రస్వామి వారి సన్నిధిలో ముక్కోటి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. వేకోజాము నుం డి భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శిం చు కున్నారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.స్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**చేజర్ల,జనవరి2ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి వేడుకలు సోమవారం చేజర్లలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఘనంగా జరిగాయి. శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామిని ఉత్తర ద్వారదర్శనం ఏర్పాటుచేసి భక్తుల సందర్శనార్ధం ఉంచారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిఆలయాన్ని సందర్శించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. మండలం లోని పలు గ్రామాల్లో ముక్కోటి పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్య, వైద్యం కు ప్రాధాన్యతనిస్తున్న సిఎం



**ఆత్మకూరు,జనవరి2ప్రభాతవార్త:** మండలంలోని బట్టేపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానో పాధ్యా యుడు పెంచలయ్య ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు టాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ చెరుకూరి చిన్నచెంచయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ శ్రావణ కుమార్, సొసైటీ చైర్మెన్ వాసిపల్లి లక్ష్మీరెడ్డి, వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, కొర్సిపాటి వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కమిటీచైర్మెన్ ,విద్యార్థులు పాల్గొన్నారు .

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**మర్రిపాడు,జనవరి2ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి వేడుకలను మండలంలోని చుంచులూరులోని రామాలయంలో ఘనంగా నిర్వహించారు. సామవేద శిరోమణి మురళీకృష్ణశర్మ ఆధ్వర్యంలో లక్ష తులసి దళార్చన కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం వివిధరకాల హారతులు, అభిషేకాలు, వైకుంఠ ద్వారదర్శనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి అన్నప్రసాదాలను స్వీకరించారు.

## సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు జనవరి 2 ప్రభాతవార్త:** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రంగంలో టిసిబి సాంకేతిక కీల పాత్ర పోషిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సందీప్ కుమార్ తెలిపారు.కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పిసిబి వర్క్‌షాపు ముగిసింది.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతు పిసిబి సాంకేతికత వివిధ నిర్మాణాల రూపకల్పనలో కీలకపాత్ర పోషి స్తుందని అన్నారు.ఏవిధమైన నిర్మాణానికి అయినా సీఘ్రగతిన నమూనాలను రూపొందించడంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్లకు సహాయపడుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో శిక్షకురాలు రుభీనా, ఐఐసిసి విభాగాధిపతి డాక్టర్ పి చక్రపాణి,ఎలక్రి ్టకల్ విభాగాదిపతి రవికుమార్,సమన్వయకర్త సిహెచ్ శిల్పా ప్రియాంక అద్యాపకులు విద్యార్దులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలి




**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:** కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజనల్‌లలో ఉన్న అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలని మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఏఐవైఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో ఎన్నో హామీలు ఇచ్చారని, రెండు వేల రూపాయలు ఇస్తున్న పెన్షన్లు మూడు వేలు ఇస్తానని చెప్పి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత దశల వారీగా పెంచుతూ మూడు వేల రూపాయలు ఇస్తానని మాట మార్చిన ప్రభుత్వం అని ఆరోపించారు. నేను విన్నాను, నేను ఉన్నాను అని చెప్పిన మాటలు గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ దారుణమైన చర్యను సీపీఐ పార్టీగా ఖండిస్తుందని, రద్దు చేసిన పెన్షన్లు మొత్తం యధావిధిగా ఇవ్వకపోతే లబ్ధిదారులు కలిసి పెద్ద ఎత్తున మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు షాన్‌వాజ్, ఏఐవైఎఫ్ నాయకులు గౌస్, ఎన్.మధు, సర్దార్, బాదుల్లా, జలీల్, ముత్యాలు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటిక ప్రారంభించిన నేతలు



**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల గ్రామంలో 50 లక్షల రూపాయాలు అంచనాలతో కైలాసభూమి అభివృద్ధి కార్యక్రమాన్ని గతంలోనే ప్రారంభించారు.అయితే సోమవారం గ్రామ సర్పంచ్ లఘంతోటి భాగ్యలక్ష్మి అద్య క్షతన దహనవాటికలను రేబాల వైసిపి నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ద న్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, పోసింరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.ఈ కైలాసభూమి అభివృద్దిలో గ్రామ ప్రజల ఆర్ధిక సహాయం సహకారాలతో నిర్మించారు.సోమవారం ప్రారంభించిన దహనవాటిక సుమారు 22 లక్షల రూపాయాలు వెచ్చించి నిర్మించడం జరిగింది.

## అల్లూరులో నేడు ముగ్గురమ్మల గ్రామోత్సవం



**అల్లూరు, జనవరి 2 ప్రభాతవార్త** అల్లూరు గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ,శ్రీ కళుగోళమ్మ, శ్రీ పోలేరమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం మంగళవారం కనులపండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అమ్మవార్ల గ్రామోత్సవాన్ని ఆచార సంప్రదాయాలు పాటిస్తూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సద్ది నివేదన కార్యక్రమాలు, అల్లూరు ఊరు గ్రామం అంతా విశేష దీపాలంకరణతో, అమ్మవార్లకు విశేష పూల అలంకరణతో ఊరు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సర్వం సిద్ధం చేశారని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఏర్పాట్లు పూర్తి చేయగా అల్లూరు గ్రామం నుండి ఇతర ప్రాంతాలలో స్థిరపడిన గ్రామస్తులు అమ్మవార్ల గ్రామోత్సవానికి వస్తారన్నారు. గ్రామంలో నివసిస్తున్న వారి ఇంటికి బంధువులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తుంటారని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అల్లూరు ఊరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పింఛన్ల కోసం వృద్దులు పాట్లు



**కొండాపురం, జనవరి 2 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పింఛన్లు తీసుకునేందుకు కొండాపురం మండలంలోని లబ్దిదారులైన వృద్దులు అవస్థలు పడ్డారు. ప్రభుత్వం ఎక్కడికెక్కడ మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి వృద్దులకు కొత్త పింఛన్లు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినా కొండాపురం మండలంలో మాత్రం అందుకు భిన్నంగా వుంది. కొండాపురం మండలంకు చెందిన లబ్దిదారులను వింజమూరులో ఎమ్మెల్యే పాల్గొనే సమావేశానికి హాజరుకావాలని అక్కడే కొత్త పింఛన్లు తీసుకోవాలని మండలంలోని 19 పంచాయతీల వైసిపి నాయకులు తెలిపారు.అయితే సుమారు 30 కిలోమీటర్లు వున్న వింజమూరుకు వెళ్లి పింఛన్లు తీసుకునే క్రమంలో వృద్దులు పడరాని పాట్లు పడ్డారు. ఇదిలావుంటే మండలంలోని 19 పంచాయతీల్లో ఒక్కటైన సాయిపేట పంచాయతీలో కొత్త పింఛన్లను స్థానిక సర్పంచ్ పాలకీర్తి కోటేశ్వరమ్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం మండలంలో చర్చనీయాంశమైంది.

## జగన్ గెలిస్తే వాలంటీర్లు పర్మినెంట్ ఉద్యోగులు



**కలిగిరి,జనవరి02, ప్రభాతవార్త;**వాలెంటీర్లు కష్టపడి పనిచేసి 2024లో వైసిపిని గెలిపిస్తే వాలెంటీర్లను జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా చేయడంజరుగుతందని ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.సోమవారం కలిగిరిలో జరిగిన గ్రామ వాలెంటీర్లు,సచివాలయ కన్వీనర్లు సమావేశంలో యంఎల్‌ఏ పాల్గొన్నారు. ఈసందర్భంగా యంఎల్ మాట్లాడుతూ వైసిపిపార్టీకి, ప్రజలకు వారదులు వాలెటీర్లన్నారు.ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలోనూ, ప్రభుత్వానికి మంచి పేరుతేవడంలోనూ వాలెంటీర్లు కష్టపడి పనిచేస్తున్నారన్నారు.ఇచ్చే గౌరవ వేతనం తక్కువైనా మీరు చేసేపని ప్రజలకు సేవచేయడమేనన్నారు.మీపనితీరుకు ప్రభుత్వం శెల్యూట్ చేస్తుందన్నారు .ఇలాంటి వాలెంటీర్లు ఉండడం వైసిపి అద్రుష్టమన్నారు. అందుకే మీకు త్వరలో మంచిచేయాలని ముక్యమంత్రి ఆలోచిస్తున్నారని మీకుతప్పక న్యాయంజరుగుతుందన్నారు.అయితే ఇప్పటివరకు వాలెటీర్లు మాత్రమే ప్రజల మద్యకువెళ్లి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఇకపై పార్టీగెలుపుకోసం మరింతగా కష్టపడాల్సిన అవసరముందన్నారు. అందుకోసమే సయివాలయానికి ముగ్గురువంతున కన్వీనర్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రతి సంక్షేమ కార్యక్రమం పంపిణీలో వాలెంటీర్లు కన్వీనర్లతో కలసి పని చేయాలన్నారు. వీరితోపాటు వాలెంటీర్లు లాగానే 50గృహాలకు గృహసారదులనుకూడా నియమించడం నియమించడం జరిగిందన్నారు. వీరికి ఎలాంటి జీతంకానీ, గౌరవవేతనంకానీ ఉండదన్నారు.అయితే ప్రతి గృహసారది కుటుంబానికి ఇన్స్యూరెన్‌సథకం వర్తింపచేయడం జరుగుతందన్నారు.మీరందరూకలసి మరింతగా కష్టపడి 24లో వైసిపిగెలించేందుకు కృషిచేయాలన్నారు.భూహక్కు చట్టపట్టా, పాస్‌పుస్తకాలు అందజేత;..ప్రభుత్వం ప్రతిష్టాత్మకరం తీసుకున్న భూహక్కు చట్టం పట్టా పాస్‌పుస్తకాలు అందజేశేకార్యక్రమం యంఎల్‌ఏ కలిగిరిలో సోమవారం ప్రరంబించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటీష్‌కాలం చేసిన భూహక్కు సర్వేమరలా జగన్ ప్రభుత్వం చేపట్టడం ఆనందదాయకమన్నారు. దీనివల్ల ఇప్పటివరకు ఉన్న తగాదాలు, గలబాలు ఇక ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి,మండలకన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలండర్ ఆవిష్కరించిన వైసిపి నేతలు



**సీతారామపురం జనవరి 3 ప్రభాతవార్త:**జాతీయ దినపత్రిక వార్త 2023 వ క్యాలండర్‌ను సీతారామపురంలో వైసిపి రాష్ట్ర పంచాయితీ రాజ్ వింగ్ కార్యదర్శి టిసి అల్లూరు రాజు చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా పనిచేయడంతోపాటు సమాజంలో అనేక అంశాలను వెలుగులోకి తీసుకొని వచ్చే దినపత్రికలలో వార్త దిన పత్రిక ముందుంటుదని అన్నారు.వార్త దినపత్రిక బృందం మరిన్ని లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.ప్రజలకోసం నిస్వార్ధంగా నిరంతరం పనిచేస్తున్న వార్త దినపత్రి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.దశాబ్దాలు పైగా మీడియారంగంలో ఉన్నత విలువలు కలిగిన జర ్నలిజంను వార్త దిన పత్రిక చేస్తుందని రానున్న రోజులలో మరింత ముందుకు వెళ్లాలని కోరుతున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి కలెవెల బాలస్వామి,గుండ్లపల్లి తిరిపాలు, మస్తానయ్య,ఆకుల శ్రీను,కొండయ్య ,కప్పా ప్రదీప్, సురేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన పెన్షన్లు తిరిగి పునరుద్ధించాలి



**కోవూరు జనవరిర 2 ప్రభాతవార్త:** అనేక సంవత్సరాలుగా పేదలు తీసుకుంటున్న పెన్షన్లను వైసిపి ప్రభుత్వం అనేక కారణాలతో తొలగించడం అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి జి .శేషయ్య పేర్కొ న్నారు .కోవూ రు లోని తహసిల్దారు కార్యాలయం ప్రాంగణంలో దర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడు తు భూమిలేకుండా ఉన్నట్లుగా,కరెంటు బిల్లు ఎక్కువగా వస్తున్నాయని వందగజాలలో ఇండ్లు నిర్మాణం ఉందని అనేక కారణాలు చూపించి పెన్షన్లు తొలగించడం దారుణమని అన్నారు.వాలింటరీలు ద్వారా నోటీసులు అందుకున్న వృద్దుల మానసిక వేదన ఆందోళన కరంగా ఉందని అన్నారు.వీరికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాద్యత వహించాల్సి ఉందని అన్నారు.అనంతరం కోవూరు తహసిల్దారు పద్మకు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె బాబు,రమేష్, సురేంద్ర,సురేష్,సుబ్బారావు,హరి,గోవర్దన్,జానకిరామ్ తదితరులున్నారు.

## దళిత యువకుడిపై దాడికి పాల్పడిన వైసిపి నేత మహేష్‌ని అరెస్ట్ చేయాలి



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త:** పెట్రోలు బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజను అతి దారుణంగా, కిరాతకంగా దాడి చేసిన వైసిపి నేత మహేష్‌నాయుడుని వివిధ చట్టాల కింద వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్, దళిత సంఘర్షణ సమితి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ప్లెకార్డులు పట్టుకొని నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు.ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు గోచిపాతల వెంకటేశ్వర్లు, జి.మాలకొండయ్య, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లిలు మాట్లాడారు. ఉలవపాళ్ళ గ్రామంలో అరుంధతీయలకు ప్రభుత్వం ఇచ్చిన భూములలో వైసిపి నేత, ఎంపిటిసి మహేష్‌నాయుడు అక్రమంగా 20 అడుగుల లోతులో గ్రావెల్‌ని తరలిస్తున్నాడన్నారు. ఇదేమని అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడన్నారు. మహేష్‌నాయుడు అరాచకాలు, గ్రావెల్ అక్రమ దందాపై దగదర్తి తహశీల్దార్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. అయినా ఎవరు పట్టించుకోలేదన్నారు. తహశీల్దార్ శ్రీనివాసులు వైసిపి నేత మహేష్‌నాయుడు సమీప బంధువు అని తెలిపారు.ఈ తహశీల్దార్ వచ్చిన తర్వాత రోజు ఆరు ప్రొక్లెయిన్‌లతో వంద టిప్పర్లు గ్రావెల్‌ను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉలవపాళ్ళ పెట్రోలు బంకు వద్దకు వెళ్లి డీజల్ పట్టమని అక్కడ పనిచేస్తున్న దళిత యువకుడు తేజపై వైసిపి నేత మహేష్‌నాయుడు దాడి చేసి చంపబోయాడన్నారు. కావలి ఏరియా వైద్యశాలలో బాధితుడు చికిత్స పొందుతున్నాడన్నారు. దగదర్తి మండల తహశీల్దార్ శ్రీనివాసులనాయుడు అక్రమ గ్రావెల్ తవ్వకాలు ప్రోత్సహిస్తూ రాజకీయ, ఆర్థిక వత్తిడులకు లోబడి ప్రభుత్వ భూములను యథేచ్ఛగా అమ్ముకుంటున్నాడన్నారు. అక్రమ గ్రావెల్ వల్ల ఈ ప్రాంతంలో వ్యవసాయం కూడా కుంటుపడిందన్నారు. దళిత యువకుడిపై దాడికి పాల్పడిన వైసిపి నేత మహేష్‌నాయుడుని వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు దగదర్తి తహశీల్దార్, రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలన్నారు.

## కావలి బృందావనం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి వేడుకలు



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** కావలి పట్టణం బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి పండుగ వేడుకలు కనులవిందుగా జరిగాయి. వెంకటేశ్వరస్వామి ఆలయం ముందు ఏడు ద్వారాలను అద్భుతంగా ఏర్పాటు చేశారు. విశేషమైన రకరకాల పూలతో ఆలయంలోని ధ్వజస్తంభాన్ని, ఉత్సవమూర్తుల్ని అలంకరించారు. భక్తులు ఉత్తరద్వారం ద్వారా వెళ్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పట్టణంలోని వివిధ రంగాల ప్రముఖులు, భక్తులు, కాలనీ వాసులు దర్శించుకున్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక కమిటీ చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), రాజా రమణయ్య, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, చక్కా సూరి, కోటారెడ్డి, ఒలేటి గురువెంకట సీతారామగుప్తా, గోల్డ్‌షాపు రాజా, తదితరులు భక్తులకు సౌకర్యాలు కల్పించి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా ముక్కోటి వేడుకలు



**కోవూరు జనవరి 2 ప్రభాతవార్త** కోవూరులోని ఆంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వేకోజామునే లక్ష్మీనారాయణస్వామి ద్వార దర్శన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలు తిరిపాలు కుటుంబసభ్యులు వేముల వెంకటేశ్వర్లు, శివప్రియాదంపతులు మల్లికార్జున, కామాక్షి దంపతులు వ్యవహారించారు. పురోహితులు సుబ్బయ్యస్వామి, జయప్రకాష్ తదితరులున్నారు.

## వెంగారెడ్డిపాళెంలో గ్రామ సభ



**సంగం జనవరి 2 ప్రభాతవార్త** మండలంలోని వెంగారెడ్డిపాళెం గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అద్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వద్ద నుండి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అవ్వాతాతలకు నూతనంగా పెంచిన పెన్షన్ అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడలలో నడుస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీలావణ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివశంకర్‌రెడ్డి, వాలింటర్లు, ఆశా వాలింటర్ అంగన్‌వాడీ సిబ్బంది, ఎన్‌ఆర్‌జిఎస్ పిల్ట్ అసిస్టెంట్ నరేష్, అంగన్‌వాడీ టీచర్ సుగుణమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



**బిట్రగుంట, జనవరి 2 ప్రభాతవార్త** బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఇంటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం నుండి దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. కొందరు విద్యార్థిని, విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి కళాశాలకు వస్తున్నారని వారికి భోజన సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులుపడుతూ సాయంత్రం జరిగే తరగతులకు గైర్హాజరవుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో రెండు పూటల తరగతులకు విద్యార్థులు హాజరుకావాల్సి వుండటంతో వారికి భోజన వసతి కోసం దాతల్ని సంప్రదిస్తే కొంతమంది దాతలు ముందుకు వచ్చి దానికయ్యే ఖర్చును భరిస్తామని తెలపడంతో ఈ సదుపాయాన్ని కల్పించామన్నారు. ఇందుకు సహకరించిన వారందరికీ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆమె తెలిపారు.

## సంగం బిసి హాస్టల్‌లో నూతన సంవత్సర సంబరాలు



**సంగం జనవరి 2 ప్రభాతవార్త** సంగం మండలం బిసి హాస్టల్‌లో విద్యార్థులు నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. సంక్షేమాధికారిణి మల్లేశ్వరమ్మ ను విద్యార్థులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆమెకు నూతన సంవత్సర, బర్తడే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, సిబ్బంది చూపించిన అభిమానానికి ఆమె ఒకింత ఉద్వేగ్నాకి గురైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు హాస్టల్‌లో వున్న విద్యార్థులందరు తన బిడ్డలని వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా అధికారి వై. వెంకటయ్య, ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి ఆదేశాను సారం హాస్టల్ విద్యార్దినులు ఉత్తమ మార్కులు తెచ్చుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## 4న మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



**కావలి రూరల్, జనవరి 2 ప్రభాతవార్త** కావలి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 4వ తేది మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## కావలి తహాశీల్దార్, సబ్‌ట్రెజరీ అధికారుల్ని సత్కరించిన పెన్షనర్లు



**కావలి రూరల్, జనవరి 2 ప్రభాతవార్త** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం కావలి ప్రభుత్వ పెన్షనర్లు కావలి తహాశీల్దార్ కోలగట్ల మాధవరెడ్డిని, కావలి సహాయ సబ్ ట్రెజరీ అధికారి ఆర్. జగజ్జీవన్‌రామ్, సబ్‌ట్రెజరీ అధికారి వి.ఎ. సంపత్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకె అందజేసి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షనర్లు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల జీవితాలలో వెలుగులు నింపాలని, పెన్షనర్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు ఎస్.కె. ఖాదర్‌బాషా, ఎం.వి.యన్. ప్రసాదరావు, సిరాజ్ మొగల్, వి. రోశయ్య, లేళ్ళ అశోక్‌కుమార్, టి. శ్యాంప్రసాద్, శేషగిరిరావు, టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గీతామయిలో దుప్పట్లు, పండ్లు పంపిణీ



**నెల్లూరుటౌన్, జనవరి 2, ప్రభాతవార్త:** పినాకినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్, రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సండే మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఎం.డి. హాఫీజుద్దీన్ సౌజన్యంతో సోమవారం నెల్లూరు నగరం బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత లేబర్ కమిషనర్ రాచపాళెం రఘు మాట్లాడుతూ హాఫీజ్ తనకు వచ్చిన ఆదాయంలో కొంత, ఇలా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పినాకినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ స్పందించే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఓ మనిషి నువ్వు సంపాదించడమే కాదు అందులో కొంత నీ చుట్టుపక్కల ఉన్న నలుగురి ఆకలి తీర్చడానికి నువ్వు ఖర్చు చేయగలిగినప్పుడే నీ జీవితానికి ఒక అర్థం పరమార్థం ఉంటుందని వివరించారు. ఆశ్రయం అధినేత తమ్మినేని పాండు, గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అరవ రాయప్ప, టివి నటులు సింగంశెట్టి మురళీమోహన్, సండే మార్కెట్ యూనియన్ సభ్యులు పి. శరవణన్, కె. కుమరవేలు, వి. రామచంద్రన్ పాల్గొన్నారు.

## ప్రజా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ




**నెల్లూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త:** ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలను కలుపుకుని నెల్లూరు గాంధీ బొమ్మ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియా ఉల్‌హక్ మాట్లాడుతూ 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు మౌలానా ఆజాద్ పేరుతో ఇచ్చే స్కాలర్‌షిప్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికే ముస్లీం మైనార్టీ వర్గ ప్రజలు ఉపాధి లేక వచ్చే కొద్దిపాటి స్కాలర్‌షిప్‌లతో చదువులు సాగిస్తున్న విద్యార్థులకు ఆ చదువులు కూడా అందకూడదనే దురాలోచనతో కేంద్ర ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ రద్దు చేసిందన్నారు. దీంతో చాలా మంది నిరుపేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇప్పటికే స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకుని పాఠశాల ద్వారా ఫార్వార్డ్ చేసిన దరఖాస్తులను రద్దు చేయడం తీవ్ర ఆక్షేపనీయమని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని మైనారిటీ విద్యార్థుల హక్కులు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. యూనిఫామ్ సివిల్ కోడ్ అసాధ్యమని లా కమిషన్ చైర్మన్ బల్బీర్ సింగ్ తేల్చి చెప్పినా కేంద్ర ప్రభుత్వం బలవంతంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలులోకి తేవాలని ప్రయణిస్తుందన్నారు. ఆర్టికల్ 25కి విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం బలవంతంగా యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టాలని ఆమోదం చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఇది ముమ్మాటికీ ముస్లీం పర్సనల్ లా బోర్డు మీద దాడి చేయడమే. ఇస్లామిక్ లాను అంతం చేయాలనే దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నాలు, మేధావులు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు యూనిఫాం సివిల్ కోడ్ సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా వినిపించుకోకుండా దీనిని అమలు చేయాలని ప్రయత్నించడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజ్యసభ సభ్యులు, పార్లమెంటు సభ్యులు యూనిఫాం సివిల్ కోడ్‌ను తీవ్రంగా ఖండించాలన్నారు.

## హై లెవల్ బ్రిడ్జిలు నిర్మించండి



**నెల్లూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో వర్షాల మూలంగా ప్రజల రాకపోకలకు అంతరాయంగా ఉన్న ప్రాంతాలలో హై లెవల్ బ్రిడ్జిలు నిర్మించాలని బీజేపీ నేత మిడతల రమేష్ జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. కోవూరు - పాటూరు రోడ్డులో కోవూరు చెరువు కలుజుపై నీటి ప్రవాహం వలన వాహనదారులకు ఇబ్బంది ఉందన్నారు చేజర్ల మండలం తూర్పు కంబంపాడు రోడ్డులో సాధారణ వర్షాలకు నల్ల వాగు పొంగడం వలన నాలుగైదు రోజులు కంబంపాడు, కోటితీర్థం, యనమదల, బిల్లుపాడు, కాకివాయి, కండపురం గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. నల్లవాగు హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. నెల్లూరు రూరల్ పొట్టేపాళెం కలుజుపై నీరు నిరంతరం ప్రవహిస్తుందన్నారు. బ్రిడ్జి నిర్మించాలన్నారు. విడవలూరు మండలం ఊటుకూరు - పల్లెపాళెంల మధ్య ఉన్న పెన్నా నదికి ఉన్న గండిని పూడ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు బీజేపీ మండల అధ్యక్షులు రఘురామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జయచంద్ర, నారాయణ, విష్ణు, సాయి శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, చింతగింజల సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్‌ట్యాంకులను శుభ్రం చేయాలి



**కోవూరు జనవరి 2 ప్రభాతవార్త** గ్రామణ ప్రాంతాలలోని ఓవర్ హెడ్ ట్యాంకులను పంచాయితీ కార్యదర్శిలు ప్రత్యేకంగా చొరవ తీసుకొని క్రమం తప్పకుండా శుభ్రం చేసేలా తగు చొరవ తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూస్ డిఇ లీలాప్రకాష్ తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం ఓవర్ హెడ్ ట్యాంకులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్లోరినేషన్‌తోపాటు ట్యాంకు పరిశరాల కూడా పరిశుభ్రంగా ఉంచుకునేలా దృష్టిపెట్టాలని అన్నారు. అనంతరం ఆప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సైడు కాలువ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్‌డబ్ల్యూస్ ఏఇ జగదీష్, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు బహుమతులు ప్రదానం



**కావలి రూరల్, జనవరి 2 ప్రభాతవార్త** కావలి పట్టణం వాయునందన ప్రెస్‌వీధిలోని సచివాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సచివాలయ సిబ్బందికి బహుమతులు ప్రదానంచేశారు. వైసిపి నాయకులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, దామిశెట్టి సుధీర్‌నాయుడులు సిబ్బందికి బహుమతులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ పెసల వెంకటేశ్వర్లు, సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చాలి



**మనుబోలు, జనవరి 2 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏ లక్ష్యంతో అయితే విద్యార్థులకు ట్యాబ్లు ఇచ్చారో వాటిని వారు సద్వినియోగం చేసుకొని ఆయన పేరు నిలబెట్టాలని సర్పంచ్ మన్నెమాల సమత పిలుపునిచ్చారు. మండలంలోరి గురువిందపూడి ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆమె ట్యాబ్లు పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడంతో వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్దితో పనిచేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి, విద్యాదీవెన, నాడు-నేడు పథకాలకు 50 వేల కోట్లు ఖర్చు చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు ప్రవేశపెట్టి పాఠశాల రూపురేఖలే మార్చేశాడని ఆ గ్రామ వైసిపి నేత, మాజీ కనుపూరు కాలువ కమిటీ వైస్ చైర్మన్ మన్నెమల సుధీర్‌రెడ్డి కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలలు మరిపించే విధంగా అన్ని వసతులు ఏర్పడ్డాయని ఎంపిడివో జి. వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం లక్ష్మి నారాయణ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో గురివిందపూడి పంచాయతీ




**మనుబోలు, జనవరి 2 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి వల్ల గురివిందపూడి రూపురేఖలే మారి పోయయని సర్పంచ్ సమత తెలిపారు. కొత్త సంవత్సరంలో మొదటి సారిగా గురివిందపూడిలో గ్రామసభ నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వల్ల గ్రామంలో అనేక అభివృద్ధి, సంక్షేమ చేపట్టామని తెలిపారు. గతంలో అనేక సమస్యల్ని మంత్రి కాకాణి దృష్టికి తీసుకుపోయిన వెంటనే వాటిని మంజూరు చేయించి పంచాయతీలో అమలు చేసినట్లు తెలిపారు. గురివిందపూడి పంచాయతీ మండలంలో అనేక గ్రామాలకు ఆదర్శం కావాలని ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు సూచించారు. శుభ్రత, పరిశుభ్రతలో గురివిందపూడి ప్రత్యేకమైనదని ఇవోపిఆర్‌డి పుట్ట వెంకట రమణ తెలిపారు. ఈ గ్రామసభలో వైసిపి నాయకులు మన్నెమాల సుధీర్‌రెడ్డి, మన్నెమాల శ్రీహరిరెడ్డి, చేవూరు సూరయ్య, పంచాయతీ కార్యదర్శి అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పథకం ప్రకారమే చంద్రబాబుపై వైసీపీ కుట్ర

**నెల్లూరు జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం** గత 40 సంవత్సరాల నుండి చంద్రబాబునాయుడు ర్యాలీలు నిర్వహిస్తున్నాడని, గుంటూరు, కందుకూరులో లాగా ఇప్పటి వరకు ఎలాంటి దుర్ఘటనలు చోసుచేసుకోలేదని ఇదంతా చూస్తూంటే ఒక పథకం ప్రకారం కావాలనే వైసీపీ ప్రభుత్వం చేస్తున్నట్లుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఒట్టూరు. సంపత్‌రాజు సోమవారం ఒ ప్రకటనలో ఆరోపించారు. ఇలాంటి వరుస సంఘటనలు ఎప్పుడూ జరగలేదని అన్నారు. వరుసగా ప్రాణనష్టం, తొక్కిసలాటలు జరుగుతున్నాయని, ప్రభుత్వం పోలీసుల భద్రత లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయని చాలినంత పోలీసు బలగాలను ఏర్పాటు చేసుంటే ఇవి పునరావృత్తం కాకుండా ఉండేదని ఆయన వెల్లడించారు. టీడీపీ తరపున పెద్దఎత్తున వాలంటీర్లను ఏర్పాటు చేసుకుంటున్నామని, స్వయంగా జనాన్ని నియంత్రించు కుంటున్నామని అంత ప్లాన్డ్‌గా తొక్కిసలాట వీడియోలు, చంద్రబాబును తిట్టించే వీడియోలు తీసుకోవడం ఎలా సాధ్యం అవుతుందని దీనిని బట్టి చూస్తూంటే పథకం ప్రకారమే వైసీపీ ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడుతోందని అర్థం చేసుకోవచ్చన్నారు. లేకపోతే ఆదివారం సాయంత్రం నీలి సోషల్ మీడియా పెయిడ్ ముఠా మాత్రం చాలా బీజీగా ఉంటున్నారన్నారు. ఒక దుర్ఘటన జరగబోతోందని వారికి ముందుగానే తెలిసినట్లుగా పకడ్బందీగా ట్రెండ్ చేయడానికి అవసరమైన హ్యాష్‌ట్యాగ్‌లు, నారా హంతకుడు లాంటి టైటిల్స్‌తో పోస్టర్లు వేసుకుని రంగంలోకి దిగారని అర్థం చేసుకోవచ్చన్నారు. అక్కడ తొక్కిసలాట జరుగుతుందని ముందుగానే తెలిసినట్టుగా ఎరికిఈ సాధ్యం కాని రీతిలో అక్కడే చంద్రబాబును బూతులు తిట్టేందుకు కొంతమందిని ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఒకరిద్దరు మహిళలే అన్ని యూట్యూబ్ చానళ్ళలో మీడియాతో మాట్లాడడం, చూస్తూంటే ఇది ముందస్తు ప్రణాళికని ఇట్టే తెలిసిపోతోందన్నారు.

## ఈ క్రాప్ నమోదుకు రైతులు సహకరించాలి



**కోవూరు జనవరి 2 ప్రభాతవార్త** కోవూరు వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ పరిధిలోని 5 మండాలలో ఉన్న రైతులు ఈ క్రాప్ నమోదుకు పూర్తి స్థాయిలో సహకరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యలయంలో సోమవారం సబ్‌డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ క్రాప్ నమోదు వలన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు సబ్‌డివిజన్ పరిధిలోని 5 మండాలలో 30168 హెక్టార్లకు గాను ఇప్పటి వరకు 16237 ఏకరాలకు సంబంధించి ఈ క్రాప్ నమోదు అయిందని అన్నారు. ఈ సందర్భంగా 5 మండాలలకు సంబంధించిన వ్యవసాయాధికారులతో పలు విషయాలపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, కృష్ణయ్య, లక్ష్మీ, మేరి కమల, శ్రీహరి, సురేంద్రరెడ్డిలున్నారు.

## 4 న మెగా ఉచిత వైద్యశిబిరం



**సీతారామపురం జనవరి 2 ప్రభాతవార్త** అందులలిపి లూయి బ్రెయిలీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ అందత్వ దినోత్సవం సందర్భంగా వికలాంగుల సంక్షేమసంఘం ఆద్వర్యంలో ఈనెల 4 వ తేది ఉదయగిరిలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో నెల్లూరు ఐ హాస్పటల్ వైద్యులచే మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆదోని రమణయ్య, ఎం భారతీలు సోమవారం తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైసిపి ప్రచార కార్యదర్శి శాంతకుమారిలు పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉచిత బస్సుపాసులు రైలు పాసులను ఇవ్వడం జరుగుతుందని కావల్సిన వారు ఆధార్, రేషన్‌కార్డు సదరన్ మెడికల్ సర్టిపికేట్ జెరాక్స్‌లతో పాటు రెండు పోటోలు తీసుకొని 4 వతేది ఉదయం సభాప్రాంగణానికి చేరుకోవాలని అన్నారు.

## తెలుగుయువత జిల్లా నేత పైడి హర్ష పరిస్థితి విషమం



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గం బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన తెలుగుయువత జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడి హర్ష పరిస్థితి విషమం కావడంతో విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నేతలు చెన్నై అపోలో వైద్యశాలకు హుటాహుటిన పరుగులు తీశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, నెల్లూరు పార్లమెంటు రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరినాయుడులు సోమవారం చెన్నై అపోలో వైద్యశాలలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న పైడి హర్షను చూసి ఉద్వేగానికి లోనయ్యారు. మెరుగైన వైద్యం అందించి ప్రాణాలను కాపాడాలని అపోలో వైద్యుల్ని బీద రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల్ని ధైర్యంగా వుండాలని చెబుతూ పైడి హర్షాకు ఎటువంటి ఆపద జరగకుండా వుండాలని భగవంతుడిని ప్రార్దించారు.

ఈ నెల 28వ తేది కావలి ఎమ్మెల్యే నివాసం వద్ద తెలుగుయువత నేత పైడి హర్ష పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన విషయం తెలిసిందే. కావలిలోని ప్రభాకర్‌నాయుడు వైద్యశాలలో, నెల్లూరు అపోలో వైద్యశాలలో పైడి హర్షాని తరలించి వైద్యం అందించి పరిస్థితి ఆందోళనకరంగా వుండటంతో చెన్నై అపోలో వైద్యశాలకు తరలించడం జరిగింది.

## భక్తి శ్రద్ధల నడుమ ఉత్తర ద్వారదర్శనం



**సంగం జనవరి 2 ప్రభాతవార్త** ముక్కోటి ద్వారదర్శనం పురస్కరించుకొని సంగం మండలంలోని అన్నారెడ్డిపాళెం గ్రామంలో సీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి భక్తులకు ఉత్తర ద్వారదర్శనంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. సిద్దీపురం గ్రామంలో కూడా కోదండరామస్వామి వారి సన్నిధిలో ముక్కోటి వేడుకలు నిర్వహించారు.

## వైభవంగా గ్రామోత్సవం



**కోవూరు జనవరి 2 ప్రభాతవార్త** కోవూరులోని కొత్తూరు గ్రామంలో వెలసియున్న శ్రీకోదండ రామస్వామి వారి ఆలయంలో సోమవారం ముక్కోటి పర్వదినం సందర్భంగా స్వామి వారి ఉత్తర ద్వారదర్శన కార్యక్రమాన్ని ఆలయ ప్రదానార్చకులు విజయరాఘవాచార్యులు ఆద్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధులలో స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండుగగా నిర్వహించారు.చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు అదిక సంఖ్యలో పాల్గోన్నారు.భక్తులందరికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## పనిచేసేముఖ్యమంత్రికావాలో..
## మాటలు చెప్పే ముఖ్యమంత్రికావాలో మీరే చెప్పండి



**కలిగిరి,జనవరి 2, ప్రభాతవార్త;**మాటలు చెప్పి మభ్యపెట్టి ఓట్లుదండుకునేవారుకావాలో చెప్పిన మాటతప్పకుండా అబివృద్ది చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కావాలో ప్రజలు నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్న మైందని ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు .వైయస్సాన్ సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమానికి మేకపాటి చంద్ర శేఖర్‌రడ్డి ముఖ్యఅతిదిగా పాల్గోన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం అవ్వతాతలకు జనవరి నెలనుండి రు2750లు పంపిణీ కార్యక్రమం ప్రారంబించడం జరిగింది. ఈసందర్బంగా జరిగిన సమావేశంలో యంఎల్‌ఏ మాట్లాడుతూజగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చెప్పిన చెప్పిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ముందుకుపోతున్న ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు ఆరోగ్యశ్రీ, 108,జలయజ్ఞం లాంటి ప్రజారంజకమైన పథకాలతో ప్రజల్లో స్తానం సంపాదించుకుంటే ఆయన తనయుడిగా జగన్ నవరత్నాలపేరుతో సామాన్యులకు కావలసిన అవసరాలను తీరుస్తూ ప్రజలచేత జేజేలు పలికించేకుంటున్నారు.పిల్లలు చదువుకోసం ఎక్కడా లేని విదంగా నాడునేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేకలు మారుస్తున్నారన్నారు.ఈ నాడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరెట్‌పాఠశాలలుకన్నా మిన్నగా ఉన్నాయన్నారు.గతంలో అప్పో సప్పోచేసి కార్పోరేట్ స్కూళ్లల్లో చదివించేతల్లిదండ్రులు నేడు ప్రభుత్వ పాఠశాలలు చూసి మురిసిపోతున్నారన్నారు.8వ తరగతి విధ్యార్దులకు 32వేలరూపాయలు విలువచేసే ట్యాబ్‌లు ఉచితంగా అందజేయడమే కాకుండా విధ్యార్దులకు ఫ్యూచర్‌లో ఉపయోగపడే విధ్యకు సంబందించిన సమాచారం అందులో పొందుపరచడం జరిగిందన్నారు. రేపటి భావితరాలకోసంపాటుపడుతున్న ముఖ్యమంత్రినిగురించి విధ్యార్దులను అడిగినా ముఖ్యమంత్రి పనితనాన్ని చెబుతారన్నారు.ఇంతగా కష్టపడుతున్న ముక్యమంత్రిని మరలా గెలిపించుకోవాల్సిన భాద్యత మనందిరిపై ఉదన్నారు. తాగునీరు, సాగునీటికోసం ముఖ్యమంత్రి పాటు పడుతున్నారన్నారు.వెలలుకొండ, సోమశిల ఉత్తరకాల్వపనులన్నీ తాను సాదించినవేనన్నారు.వెలుకొండ పూర్తయితే ఈప్రాతం సశ్యశ్యా మలమౌతుందన్నారు.ముఖ్యమంత్రి పనితీరును చూసిన భారత ప్రదానికూడా దేశంలో రెండవ స్తానంలో ఆంద్రప్రదేశ్‌ఉందంటే కితాబిచ్చారన్నారు.2024లో తనకు మరొక చాన్సు ఇవ్వాలని సియంగా జగన్‌మోహన్‌రెడ్డి తనను గెలిపించాలన్నారు.కలిగిరి జడ్పీటీసి సభ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్మోన్‌రెడ్డిని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని 24లో గతంకన్నా అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపున్నారు.వైసిపి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, మండల తాసిల్దారు సురేష్,శిద్దనకొండూరు సోసైటీ అద్యక్షులు దగుమాటి ఆదిశేషారెడ్డి,జిల్లా నాయకులు బొల్లినేని వెంకట సత్యన్నారాయణ,రాష్ట్ర పోలీస్ కార్పొరేషన్ డైరక్టర్ జాన్సీ, కలిగిరి సర్పంచి రాగిదివ్య,ఉపసర్పంచి పాలూరి కొండారెడ్డి,కార్యదర్సి చెంచుక్రిష్ణారెడ్డి,సచివాలయశిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విష్ణాలయంలో ఘనంగా జరిగిన ముక్కోటి ఏకాదశి వేడుకలు





**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కావలి విష్ణాలయం పూలతో, విద్యుత్ దీపాల అలంకారాలతో భక్తుల్ని ఆకర్షించింది. సోమవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు భక్తు లు తండోపతండాలుగా తరలివచ్చి క్యూలో ఉత్తర ద్వారం ద్వారా శ్రీ లక్ష్మీకాంత స్వామిని దర్శించు కు న్నారు. విశేష పూజలు నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక పెండెం సెంట ర్ నుంచి పోలేరమ్మ గుడి వరకు వాహనాల రాకపోకలు నిలిపివేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు. విట్స్ ఇంజ నీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునీల్ ఆధ్వర్యంలో విద్యార్థులు క్యూలో భక్తుల్ని దర్శనానికి పంపారు. ఆలయ అనువంశిక అర్చకులు రామాచార్యులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు సౌక ర్యాలు కల్పించారు. ఆలయ ప్రధాన వాకిటిలో పెద్దపెద్ద పూలగజమాలతో లక్ష్మీకాంతస్వామిని అలంకరించి భక్తులకు హారతులిచ్చారు. అనంతరం పట్టణంలో స్వామి వారి ఊరేగింపును భక్తులు దర్శించుకున్నారు.

## లక్ష్మీకాంత స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** ముక్కోటి పర్వదినం సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతా ప్‌కు మార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు,కావలి ఆర్డీవో శీనానాయక్‌లు సోమవారం కావలి విష్ణాలయంలో లక్ష్మీకాంతస్వామిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.ప్రముఖ రియల్టర్, ఆలయాల గుప్తదాత, వైసిపి నేత జనిగర్ల మహేంద్ర యా దవ్, వేద పండితులు, ఆలయ ధర్మకర్త కసవరాజు కుటుంబ సభ్యులు కృష్ణమోహన్‌లు స్వాగ తంపలికారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి ఆలయ ప్రాంగణంలో భక్తులందరిని పలకరించారు.

## పెన్షన్ పెంచి సంతోషాలు పంచిన జగనన్న



**వింజమూరు,జనవరి 2 ప్రభాతవార్త:**నూతనసంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి పేదల జీవితాల్లో సంతోషాలు నింపారని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో వింజమూరు, కొండాపురం మండలాల పెన్షన్‌దారులకు పెంచిన పెన్షన్ అందజేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అవ్వ,తాత మొహంలో చిరునవ్వు చూసేందుకు 2500నుండి2750రూపాయలకు పెంచారు. గతంలో పెన్షన్‌కొరకు ఎదురుచూపులు బాధ పోయిందని, నేడు పొలంలో ఉన్నా ,ఆసుపత్రిలో ఉన్నా తమవద్దకే పెన్షన్ వాలంటీర్‌ద్వారా వస్తుందని, ప్రభుత్వ ఉద్యోగిలా 1వ తేదీనే టంచన్‌గా చేనేత, మత్స్యకార, చర్మకార, కల్లుగీత కార్మికులకు వైఎస్ఆర్ పెన్షన్‌కానుకను అందిస్తున్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ఎన్నికలమానిఫెస్టోలో హామీలన్నీ జగనన్న ప్రభుత్వం నిలబెట్టుకుంటూ పేదలకు బాసటగా నిలుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో 2వేలు రూపాయలున్న పెన్షన్‌ను 3వేలరూపాయల వరకు పెంచుతామన్న హామీని 3వ ఏడాది నుండి 2500నుండి2750రూపాయలకు పెంచిన పెన్షన్ 1వతేదీ తెల్లవారుజామునుంచే పెన్షన్ డబ్బును అందజేస్తుందన్నారు. పెన్షన్‌దారుడు రానున్న ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, కొండాపురం ఎంపిపి బొడ్డు అనూరాధ, వింజమూరు సర్పంచ్ సృజన, వింజమూరు , కొండాపురం ఎంపిడిఒలు ప్రసన్నకుమారి, ఎం.బ్రహ్మయ్య, కొండాపురం మండల పార్టీ కన్వీనర్ చిమిలి రాజేంద్రప్రసాద్, వైసిపి నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ



**నెల్లూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ ప్రక్రియ జిల్లాలో జరుగుతుంది. సోమవారం 90 శాతం మందికి పెన్షన్లు కానుక పంపిణీ చేశారు. 314237 మందికి కానుక అందజేయాల్సి ఉంది. 283027 మందికి అందజేశారని డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు..

## హరిరామ జోగయ్యను అరెస్టు చేయటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం



**నెల్లూరు,జనవరి2 ప్రభాతవార్త-విద్య** వైకాపా ప్రభుత్వ వైఫల్యాలలను ఎండగడుతూ ఎనిమిది పదుల వయస్సుల్లో శాంతియుత మార్గంలో దీక్షలు చేపడుతన్న హరిరామ జోగయ్యపై దౌర్జన్యానికి పాల్పడి, అరెస్టు చేయటం ప్రభుత్వ అసమర్ధతకు ప్రత్యక్ష్య నిదర్శనమని జేనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. జోగయ్య అరెస్టును నిరశిస్తూ, ఈడబ్ల్యూఎస్ సాధనకకోసం కాపుసేన జిల్లా అద్యక్షులు పూసల మల్లేశ్వరరావు ఆద ్వర్యంలో నగరంలోనిస్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న దీక్షాశిబిరాన్ని జనసేన నాయకులు సోమవారం సందర్శించారు. దీక్షలకు వారి మద్దతును ప్రకటించారు. ఈ సందర్బంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు కాపులకు రావాల్సిన న్యాయమైన ఫలాలలను అడిగినందుకు నాయకులపై అక్రమకేసులు బనాయించటం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ప్రశ్నించే గోంతులను అరెస్టు చేసినంత మా త్రాన మూగబోతాయి అనుకొవటం సరైన పద్దతి కాదని హితవు పలికారు.80 సంవత్సరాలు పైబడిన జోగయ్య శాంతి యుతంగా చేస్తున్న నిరసనను అనచివేయ్యాలనుకోవటం దారుణమని ఆయనఅరెస్టును తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏ కులం, ఏ వర్గం, ఏ మతం వారు సంతోషంగా లేరన్నారు. అందరిని ఇబ్బదులకు గురిచేస్తున్న వైకాపా పాలనకు ప్రజలు రానున్న రోజుల్లో బుద్ది చెప్పాలన్నారు. రావాల్సిన రిజర్వేషన్లు అందక బిసీల బిడ్డలు పాలిటెక్నిక్ పరీక్షల్లో హాల్‌టిక్కెట్లు తెచ్చుకోలేని దుస్తితిలో ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. మైనారిటీల అంశానికి వస్తే వారికి ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లను కూడా అందించకుండా వారి భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టివేశారన్నారు. కాపుల నిధులను దారిమళ్లించి స్వప్రజయోజనాలను చూసుకున్న ముఖ్యమంత్రికి ప్రజలు బుద్ది చెప్పే సమయం ఎంతో దూరంలో లేదన్నారు.రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుంది అనడానికి తమ పా ర్టీకి మద్దతు పలికిన మహాసేన రాజేష్‌పై అధికార పార్టీ కార్యకర్తలు దాడికి పాల్పడటమే ప్రత్యేక్ష్య నిదర్శ నమన్నారు. కాపులకు న్యాయంగా రావాల్సిన 5శాతం ఈడబ్ల్యూఎస్ ను మంజూరు చేయ్యాలన్నారు.లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ ఉదృతం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్,కంధర్, వర్షన్, అమీన్, మహేష్, శ్రీనివాసులు, అజయ్, సుమంత్, బండి అనిల్, హాజరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ



**ఆత్మకూరు,జనవరి2 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం వైసిపి నాయకుడు చంద్రా హజరత్‌నాయుడు తండ్రి చంద్రా పద్మయ్యనాయుడు సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరత్‌నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు.పద్మయ్య నాయుడు మృతిగల కారణాలను కుటుంబ సభ్యులనడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక వైసిపి నాయకులున్నారు.

## నిర్దేశించిన సమయానికి అర్జీలకు పరిష్కారం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన సమయం లోపు అర్జీల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ సంపత్‌కుమార్ అధికారులకు సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి గడువు లోపు పరిష్కరించాలని ఎస్‌ఈ అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించిన గడువు లోపు సమస్యలు పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషన్ ద్వారా 11 సమస్యలు, స్పందన వేదికలో 13 విజ్ఞప్తులను అందుకున్నామని, గడవు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్పందన వేదికలో మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సంజయ్, సెక్రటరీ హేమావతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న పథకాలు - దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే



**మర్రిపాడు, జనవరి2ప్రభాతవార్త:**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం సాయంత్రం ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలకంటే అదనంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ , నాడు-నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాలు దేశంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పనితీరుపై పక్కరాష్ట్రమైన తమిళనాడు నుండి అక్కడి ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశాల మేరకు ఇటీవల అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి వెళ్ళా రన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్యాలెండర్‌ను నిర్దేశించి నిర్ణీత సమయంలోపు సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పెన్షన్‌దారులకు నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల సందర్భంగా 2500రూపాయలున్న పెన్షన్‌ను 2750రూపాయలకు పెంచి అందించారన్నారు. అవ్వ, తాతలు, వృద్ధులు, ఒంటరి మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. మర్రిపాడు మండలంలో సారవంతమైన పంటలు పండే భూములున్నప్పటికీ సాగునీరు లేక మోడు భూములుగా మారాయన్నారు .తమ తండ్రి, మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి తమ సోదరులు దివంగతమంత్రి మేకపాటి గౌతంరెడ్డిలుఈప్రాంతంలో సాగునీటి తాగునీటి సమస్య గురించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారన్నారు. దీంతో సోమశిల హైలెవల్ కెనాల్ సాధనకు రూపకల్పన జరిగిందన్నారు. ఇందులో భాగంగా సెకండ్‌ఫేస్‌లో కంపసముద్రం వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నామన్నారు. దీంతో కంపసముద్రం , చాబోలు, బ్రాహ్మణపల్లి, కృష్ణాపురం, బూదవాడ పరిసర ప్రాంతాల గ్రామాల్లోని మెట్ట భూములకు సాగునీటి వసతి ఏర్పడుతుందన్నారు. దాంతో తాగునీటి సమస్య కూడా తీరుతుందన్నారు. తమ సొంతమండలమైన మర్రిపాడు మండలాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచడానికి కృషి చేస్తున్నామని , ఇందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కోరారు. కంపసముద్రం ఎస్సీ కాలనీ, కంపసముద్రంలో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ పి.హేమంత్‌కుమార్, ఎంపిడిఒ పి.నాగమణి, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్ ఎఇలు రవితేజ, వెంక టేశ్వర్లు , ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావ్, ఎఎస్ఐ కె. శ్రీనివాసరెడ్డి, మర్రిపాడు వైసిపి కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి, బూదవాడ పిఎసిఎస్ అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు నార పరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు కాంతారెడ్డి, రాజారెడ్డి, మండల మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, మండల వైసిపి రైతు నాయకులు గంగవరపు రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ద్వారకదార్శనం



**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెంలోని కోదండ రామస్వామి వారి సన్నిధిలో ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని స్వామి వారు ఉత్తర ద్వార దర్శనంలో భక్తులకు దర్శనమిచ్చారు.వేకోజామునుండే భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరిం చా రు.కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల ము రళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు.

## దళితులపై కావలి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఇంత వివక్ష దేనికి



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి దళితులపై ఇంత వివక్ష ఎందుకో చెప్పాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రశ్నించారు. వైసిపి నేత,ఎంపిటిసి మహేష్‌నాయుడు దాడిలో గాయపడి కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న తేజను సోమవారం టిడిపి నేతలతో మాలేపాటి పరామర్శించారు. తేజ కుటుంబ సభ్యుల మాటలతో మాలేపాటి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దళితులపై దాడులకు ప్రేరేపించడం అత్యంత దారుణమన్నారు. ముసునూరులో కరుణాకర్‌ను పొట్టనపెట్టుకున్నాడన్నారు. ఇటీవల టిడిపి నేత పైడి హర్ష ఆత్మహత్య చేసుకునే స్థితికి తీసుకొచ్చాడన్నారు. ప్రస్తుతం హర్ష చెన్నైలో చికిత్స పొందుతున్నాడన్నారు. అతని పరిస్థితి విషమంగా మారిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఇంతలోనే దళిత యువకుడు గోచిపాతల తేజపై వైసిపి ఎంపిటిసి మహేష్‌నాయుడు దాడి చేసి రాడ్లతో తీవ్ర స్థాయిలో దాడి చేశాడన్నారు. ఈ దాడులు ఆందోళనలకు గురి చేస్తున్నాయన్నారు. ఇటువంటి దారుణాలు కొనసాగుతున్నా ఈ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం అత్యంత దారుణమన్నారు.వైసిపి ప్రభుత్వంలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలో అర్ధం కావడం లేదన్నారు. జగన్‌రెడ్డి పాలనను దళితులే అంతం చేస్తారని మాలేపాటి హెచ్చరికలు చేశారు. దళిత యువకుడు గోచిపాతల తేజకు న్యాయం జరిగేంత వరకు పార్టీలకతీతంగా పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. మాలేపాటి వెంట టిడిపి నేతలు జ్యోతిబాబురావు, చంద్రశేఖర్, దేవకుమార్ మాదిగ, సిపిఐ యంయల్ రాష్ట్ర నేత భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం



**చేజర్ల,జనవరి 2 ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులందరూ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన చేజర్లలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్, లాకర్లను ప్రారంభించారు . ముందుగా చెన్నకేశవస్వామి ఆలయంలో ఉత్తర ద్వారదర్శనంలో శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిఎ సిఎస్ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ఏకైక వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకోసం మంచి నిర్ణయాలు తీసుకొని విజన్ కలిగిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు .రైతులకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకోసం కృషి చేస్తున్నారన్నారు. నాబార్డ్‌నిధులతో రైతుల సౌలభ్యంకోసం గోడౌన్లను నిర్మించారన్నారు .విద్య, వైద్యం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్య తనిస్తున్నారన్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందన్నారు .రైతు భరోసా, ఈ-క్రాప్ నమోదు లాంటి పథకాల ద్వారా రైతులను ప్రోత్సహిస్తూ సమగ్ర ప్రణాళికను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు .అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజే శారు. పెన్షన్ సొమ్ముకూడా 2750 రూపాయలు చేశారన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకొని పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. అనం తరం చేజర్లలోని నాగూరుమీరావలి దర్గాను సందర్శించారు. గంథమహోత్సవం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కొందరు నాయకులు విమర్శిం చడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘ వరెడ్డి, వైసిపిమండల కన్వీనర్ తూమాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎస్.కె.శిరాజుద్దీన్, చేజర్ల సర్పంచ్ ఉడతాపుల్లయ్య, నాగులవెలటూరుఎంపిటిసి సభ్యులు వేలూరు తిరుపతినాయుడు, వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు, వైసిపి నేతలు పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఉగ్గుమూడి రఘురామిరెడ్డి, మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.